**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**



**బులెటిన్ నెం. XXXIV/48/2023**


# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 17.06.2023 (శనివారం) నుండి 21.06.2023 (బుధవారం) వరకు**


**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 43 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 30 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

రాబోవు 24 గంటలలో రాష్ట్రంలోని కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలో అక్కడక్కడ తీవ్ర వడ గాల్పులు వీచే అవకాశం ఉంది మరియు రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు నల్గొండ, సూర్యాపేట జిల్లాలలో అక్కడక్కడ అక్కడక్కడ వడ గాల్పులు వీచే అవకాశం ఉంది.

రాబోవు ఆదివారం, సోమవారం మరియు మంగళవారం రోజులలో రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **వర్షాధారంగా పంటలు సాగు చేసే రైతులు విత్తే నియమము పాటించడం (నైరుతి ఋతుపవనాలు ప్రవేశించిన తరువాత, ఒక వారంరోజుల వ్యవధిలో తేలికనేలల్లో 50-60 మి. మీ. వర్షపాతం, బరువు నేలల్లో 60-75 మి. మీ. వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనం వేసుకోవలెను) ద్వారా పంట నష్ట పోకుండా సరైన సాంద్రతలో మొక్కలు ఉండేలా చూసుకోవడానికి వీలవుతుంది.**

- **ప్రస్తుతం అక్కడక్కడ జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు ఋతుపవనాల వలన కురిసే వర్షాలు కానందున ఈ వర్షాలను ఆధారంగా చేసుకొని వర్షాధార పంటలను విత్తుకోకూడదు.**
- కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఉరుములు పిడుగులు పడే సమయంలో రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను.

## పంటలు కోత తరువాత ప్రస్తుతం రైతులు పాటించవలసిన సూచనలు.

- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను ఉపయోగించుకొని పంటలు విత్తుకోడానికి దుక్కులు చేసుకోవాలి.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు, కలుపు మందులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- వరి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట పైరుగా జనుము, జీలుగ మొదలగు పచ్చిరొట్టె పైర్లను తప్పనిసరిగా వేసుకొని నాట్లు వేసే ముందు భూమిలో కలియదున్నాలి.
- ష్రడ్డర్ పరికరాన్ని ఉపయోగించి ప్రత్తి మోడులను చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోతాయి.
- వరి కోసిన తరువాత వరి దుబ్బలను కాల్చకుండా మల్చర్ ను (అందుబాటులో ఉన్న ప్రాంతాలలో) ఉపయోగించి చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోయి పర్యావరణానికి నష్టం కలుగకుండా ఉంటుంది.

### వరి

- నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు దీర్ఘకాలిక వరి రకాల (140-150 రోజుల) నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.

- వరి నారుమడి పోసుకునే ముందు, 3 గ్రా. కార్బండాజిమ్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధికి చేసుకోవాలి.
- వరి సాగు చేసే పొలాల్లో, తొలకరి వర్షాలను ఉపయోగించుకొని జనుము లేదా జీలుగను పచ్చి రొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేదా పచ్చి రొట్టగా విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.

## కోళ్ళయాజమాన్యం

- ప్రస్తుతం రాష్ట్రంలో అక్కడక్కడ కొన్ని జిల్లాలలో వడ గాల్పుల సూచనలున్నందున, కోళ్ళు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగార్స్ ను అమర్చి షెడ్లపై వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి. కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటి దానాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

## పశుపోషణ

- ప్రస్తుతం రాష్ట్రంలో అక్కడక్కడ కొన్ని జిల్లాలలో వడ గాల్పుల సూచనల నేపధ్యంలో పశువులు, గొర్రెలు మరియు మేకలను నీడలో ఉంచవలెను మరియు తగు విధంగా నీరు మరియు మేతను అందించాలి.
- అధిక ఉష్ణోగ్రతల వలన పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండుటకు పాలిచ్చు ఆవులు మరియు గేదెలకు పూత దశలో ఉన్న పశుగ్రాసాలను మేతగా వేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/48/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 17.06.2023(Saturday) TO 21.06.2023 (Wednesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between $37^0$C to $43^0$C and $24^0$C to $30^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between $37^0$C to $43^0$C and $24^0$C to $30^0$C respectively.

## Warnings:

Severe Heat wave conditions very likely to prevail at isolated places in Kumarambheem Asifabad, Mancherial, Bhadradri Kothagudem, Khammam, Mahabubabad, Warangal, Hanumakonda districts of Telangana during next 24 hours.

Heat wave conditions very likely to prevail at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet districts of Telangana during next two days.

Thunderstorm accompanied with lightning very likely to occur at few districts of Telangana during Sunday, Monday and Tuesday.

## Weather based Agromet Advisories

- **Farmers are advised to not to take-up the sowings of rainfed crops using the recent rains as these are pre-monsoon showers.**
- **Farmers are advised to follow sowing rule i.e., Take-Up sowing of rainfed crops only after receiving a cumulative rainfall (within one week period) of 50-60 mm in light soils and 60-75 mm in heavy soils after entering of the South-West monsoon rains into the state.**
- Transport the harvested produce to safe places or cover it with tarpaulins.
- In view of the thunderstorm forecast at isolated places, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheep's to take shelter under trees.
- Move away from water bodies, electric poles and wires.

### Farmers are advised to follow some practices after the harvest of the crops

- Farmers are advised to go for land preparation using pre-monsoon showers.
- Procure and keep ready the seed, fertilizers and pesticides for timely sowing of rained crops.
- Farmers are advised to take up green manuring either with Dhaincha or Crotalaria in rice-rice crop sequence.
- Make the cotton stalks into small pieces using cotton Shredder.
- Advised the farmers no to burn the paddy stubbles. Use the mulcher to make small pieces as they are readily decomposed without polluting the environment.

## Rice

- Farmers are advised to raise rice nurseries of long duration varieties (140-150 days) wherever sufficient water is available.
- Paddy seed should be treated with Carbendazim @ 3g per kg seed.

- By taking advantage of the present rains, take-up sowing of Sunhemp or Dhaincha as in-situ green manure crop to preceding rice. Sow Greengram as catch crop to preceding rice depending on the availability of release of water.
- Advised not to take up the paddy nurseries using Telangana Sona (RNR 15048) in the month of June.

## Poultry

- In view of heat wave forecast in some districts, advised to arrange fans and foggers in sheds cover the sheds with paddy straw and arrange sprinklers. Feed with wet mash to increase the feed intake and provide cool water for drinking.

## Livestock

- In view of heat wave forecast in some districts, keep the Animals, Sheep and Goat under shade.
- Feed the livestock with green fodder to increase the fat content in the milk during the high maximum temperature.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**